హోరా.. హోరీ..

ఉత్కంఠగా సాగుతున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

- రెండో రోజూ పోటాపోటీగా కొనసాగిన ఈవెంట్లు
- డెకాథ్లాన్, హెప్టథ్లాన్, హార్డిల్స్, రిలే పరుగుపందాలు
- పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున వచ్చిన జనం
- కిటకిటలాడిన జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం

7

జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్) వేదికగా జరుగుతున్న 5వ జాతీయస్థాయి ఓపెన్ అండర్-23 మెన్ అండ్ ఉమెన్ అథ్లెటిక్స్ పోటీలు రెండోరోజు శుక్రవారం హోరాహోరీగా సాగాయి. పతకాలను సాధించేందుకు అథ్లెట్లు పోటీ పడ్డారు. శుక్రవారం ఉదయం నిర్వహించిన మెన్ అండ్ ఉమెన్, 20 వేల మీటర్ల రేస్‌వాక్, 100, 110మీటర్ల హార్డిల్స్, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందెం, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, పోల్‌వాల్ట్, హైజంప్, లాంగ్‌జంప్, త్రిపుల్ జంప్, షాట్‌పుట్ క్రీడాంశాల్లో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా పోటీల్లో పాల్గొన్నారు. అలాగే రెండో రోజు పలువురు అథ్లెట్లు రికార్డులు సృష్టించారు. రాజస్థాన్‌కు చెందిన సంజయ్‌కుమార్ 2022లో బిలాస్‌పూర్ నిర్వహించిన 20వేల మీటర్ల రేస్‌వాక్‌లో సాధించిన 1.27.14ను మీట్ రికార్డును.. జేఎన్ఎస్‌లోని సింథటిక్‌ట్రాక్‌పై నిర్వహించిన మెన్ 20వేల మీటర్ల రేస్‌వాక్‌లో ఆర్మీకి చెందిన సచిన్ బోహ్రా 1.26.59తో రికార్డు బద్దలు కొట్టి చరిత్రను సృష్టించాడు. 1500మీటర్ల పరుగు పందెంలో పంజాబ్‌కు చెందిన ప్రభ్‌జ్యోత్ సింగ్‌కు స్వర్ణ పతకం సాధించాడు. అదే విధంగా మహిళా విభాగంలో 20 వేల మీటర్ల రేస్‌వాక్‌లో రాజస్థాన్‌కు చెందిన మహిమా చౌదరి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని కొల్లగొట్టింది.

- వరంగల్ స్పోర్ట్స్ (ఆంధ్రజ్యోతి)



'జావలెన్ త్రో విసురుతున్న అథ్లెట్

డిస్కస్‌త్రోలో పాల్గొన్న అథ్లెట్

హార్డిల్స్‌లో పోటీ పడుతున్న మహిళా అథ్లెట్

పరుగు పందెంలో పోటీ పడుతున్న అథ్లెట్లు

లాంగ్ జంప్ చేస్తున్న అథ్లెట్

దీపావళిని ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్



మహబూబాబాద్ క్రైం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : దీపావళి పండుగ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా స్పెషల్ ఆఫర్లు, భారీ డిస్కౌంట్లు, గిఫ్ట్ లింకులు అంటూ సైబరు నేరగాళ్లు నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి, మోసం చేసేందుకు వీలుంటుందన్నారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అక్టోబరు మాసంలో 390 మంది రూ. 8.5 లక్షల వరకు మోసపోయి ఆర్థికంగా నష్టపోయినట్లు తెలిపారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌చేస్తే బ్యాంక్, ఇతర వివరాలు చెప్పరాదన్నారు. మొబైల్ ఫోన్‌కు వచ్చే ఏ లింక్‌లను ఓపెన్ చేసి ఆర్థికంగా నష్టపోవద్దన్నారు. అపరిచితులు ఫోన్‌చేస్తే 1930కు ఫోన్ చేయాలని సూచించారు. పండుగ వేల ప్రజలు అప్రమత్తంగా ఉండడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఒక్కరోజే మద్యం షాపులకు 558 దరఖాస్తులు

నెహ్రూసెంటర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని 61 లిక్కర్ షాపులకు మద్యం టెండర్లను దక్కించుకునేందుకు శుక్రవారం ఒక్కరోజే 558 దరఖాస్తులు నమోదైనట్లు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ బాదావత్ కిరణ్‌నాయక్ పేర్కొన్నారు. మహబూబాబాద్ స్టేషన్ పరిధిలో 158 దరఖాస్తులు నమోదు కాగా, తొర్రూరు స్టేషన్ పరిధిలో 300, గూడూరు స్టేషన్ పరిధిలో 100 దరఖాస్తులు వచ్చాయన్నారు. వెరసి జిల్లా వ్యాప్తంగా ఒక్కరోజునే 558 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 911 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. శనివారం ఒక్కరోజునే గడువు మిగిలి ఉండడంతో దరఖాస్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని చెప్పారు. దరఖాస్తుదారులు సాయంత్రం 5 గంటల్లోపే దరఖాస్తు చేసుకోవాలని, సమయం దాటినాక హడావుడి చేయకూడదని సూచించారు.

డీసీసీ




జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు పోటాపోటీ

- రెండు సార్లు అధ్యక్ష పదవిలో ఉన్నవారికి నో చాన్స్
- ఐదేళ్లు పార్టీ సభ్యత్వం ఉండాలనే నిబంధనతో మరికొందరికి నిరాశ
- నాయిని తప్పుకోవడంతో హనుమకొండ అధ్యక్ష పీఠంపై ఉత్కంఠ
- ఇనుగాల, మార్క పింగిళి, దొమ్మాటితో పాటు పలువురి పేర్లు
- వరంగల్ జిల్లా అధ్యక్ష పదవిపై పలువురు నేతల కన్ను
- ములుగులో తెరపైకి గొల్లపల్లి.. తనకే కావాలంటున్న రాంరెడ్డి
- జనగామలో కొమ్మూరికి చాన్స్ లేకుంటే రేసులో ఝాన్సీరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి
- భూపాలపల్లి, మహబూబాబాద్‌లోనూ డీసీసీ కుర్చీపై పలువురి నజర్

▪ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

కాంగ్రెస్‌లో డీసీసీ అధ్యక్ష పదవి కోసం పోటాపోటీ నెలకొంది. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్ పెట్టిన కొత్త నిబంధనలు పాత కాపులకు షాక్ ఇచ్చింది. మళ్లీ పార్టీ పగ్గాలు చేపట్టాలని భావిస్తున్న నేతలకు అధిష్ఠానం ఝలక్ ఇచ్చింది. ఐదేళ్ల పార్టీ సభ్యత్వం కూడా మరికొందరికి నిరాశ పరిచింది. దీంతో పార్టీలో సీనియర్‌లు, యువ నేతలు డీసీసీ రేసులోకి వస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాల్లో ఏఐసీసీ పరిశీలకుడు డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక కోసం సమావేశాలు నిర్వహిస్తున్నారు. అయితే హనుమకొండలో డీసీసీ ప్రెసిడెంట్ పదవికి గట్టి పోటీ ఉండగా, మిగతా జిల్లాల్లోనూ ఇదే తీరు కనిపిస్తోంది. కులాల సమీకరణలో డీసీసీ పగ్గాలు ఎవరికి దక్కుతాయో అనే ఉత్కంఠ కాంగ్రెస్ శ్రేణుల్లో నెలకొంది.



పాత వారికి నో చాన్స్

రెండు పర్యాయాలు డీసీసీ అధ్యక్షులుగా పనిచేస్తున్నవారు.. మూడోసారి అధ్యక్ష పదవికి అవకాశం లేదని మీనాక్షినటరాజన్ తేల్చి చెప్పడంతో హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా మరోసారి ఎమ్మె ల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కొనసాగుతారనే చర్చకు బ్రేక్ పడింది. హనుమకొండ జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్.నాగరాజు తదితరులు నాయిని మరోసారి కొనసాగించాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. సీఎం వరంగల్ పర్యటనలో ఇదే అంశాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించగా, పార్టీ నిబంధనలు మార్చటం కుదరదని కుండబద్దలు కొట్టినట్లుగా సమాచారం. అయితే మరోసారి జిల్లా అధ్యక్ష పదవి తనకు ఆసక్తి లేదని నాయిని రాజేందర్‌రెడ్డి అధిష్ఠానానికి లేఖ కూడా రాశారు. అయితే రాజకీయ సమీకరణలో నేపథ్యంలో నాయినినే కొనసాగించాలని ఎమ్మెల్యేలు చేసిన ప్రయత్నాలు ఫలించే పరిస్థితి కనిపించటం లేదు. అలాగే వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఐతే ప్రకాష్‌రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డి తదితరులకు కూడా మరోసారి చాన్స్ దక్కే అవకాశాలు లేకుండాపోయాయి. వీరిలో దాదాపు అందరూ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వారే. భూపాలపల్లి జిల్లా అధ్యక్ష పదవి కోసం గాజర్ల అశోక్, అప్పం కిషన్‌తో పాటు

(మిగతా 7లో..)

నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలి

ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి



ముంగిమడుగులో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న వరుణ్‌రెడ్డి

నర్సింహులపేట (మహబూబాబాద్ క్రైం) అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి సూచించారు. నర్సింహులపేట మండలంలోని ముంగిమడుగు 33బై11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందదర్భంగా విద్యుత్ సమస్యలను ఏఈ పాండునాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. డేటా అక్విటేషన్ అండ్ కంట్రోల్ ఆర్‌టీఎఫ్ఎంఎస్ రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్ పనులను పరిశీలించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తిచేసి ఎస్‌సీఏడీఏకు అనుసంధానం చేయాలని ఆదేశించారు. జిల్లాలో మిగిలిపోయిన 33బై11కేవీ సబ్‌స్టేషన్లల్లో కొనసాగుతున్న ఆటోమేషన్ పనులను నవంబరు మాసంలోగా పూర్తి చేయాలన్నారు. 33కేవీ ఇంటర్‌లింక్ లైన్ ఏడు పనులను వీలైనంత త్వరలో పూర్తి చేయాలన్నారు. జిల్లా విద్యుత్ ఏఈ విజేందర్‌రెడ్డి, డీఈ రవి, నర్సింహులపేట ఏఈ పాడునాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలి

- జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయనిర్మల



మాట్లాడుతున్న విజయనిర్మల

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు పత్తిసాగు చేసిన రైతులు తమ పంట మద్దతు ధరలకు అమ్ముకోవాలంటే కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకుని స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయనిర్మల తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పంట వివరాలు నమోదు చేసుకునే క్రమంలో ఓటీపీ కొరకు వాడకంలో ఉన్న ఫోన్ నెంబర్‌ను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. రైతులు ముందుగా సాగు చేస్తున్న పంట వివరాలను వారి క్లస్టర్ ఏఈవోల వద్ద నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే పత్తి పంట వివరాలను నమోదు చేసి ఉన్నట్లయితే వివరాలతో పాటు ఫోన్ నెంబర్ కూడా నమోదు చేసుకోవాలన్నారు. కపాస్ కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ చేసే విధానాలపై ఏఈవోలు గ్రామాలకు వస్తున్నారని, ఈనెల 17 నుంచి 24 వరకు (19, 20 తేదీల్లో సెలవులు మినహాయించి) వస్తున్నారని, ఏఈవోలు వచ్చే తేదీలను గ్రామంలో ముందుగానే తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ సదావకాశాన్ని పత్తి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

- కురవి : రైతులు కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన పెంచుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల అన్నారు. కురవి మండలం మొగిలిచర్లలో వరి, పత్తి పంటలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి సాగు చేస్తున్న రైతులు కొత్తగా వచ్చిన కపాస్ కిసాన్ యాప్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈనెల 19 నుంచి 24 వరకు ఏఈవోల వద్ద పత్తిపంట వేసిన ప్రతిరైతు పంటను నమోదు చేసుకోవాలని కోరారు. పత్తి పంటను సీసీఐకి అమ్మదలచిన రైతులు వారి వివరాలను స్లాట్‌లో బుక్ చేసుకుని అమ్ముకోవాలని తెలియజేశారు. దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవో గుంటక నర్సింహారావు, ఏఈవో రాజేశ్వరి, చల్లగుండ్ల ప్రవీణ్, నీలం రమేష్, మాధవరావు, వీరభద్రచారి, నామ రామారావు, ఏపూరి వీరన్న పాల్గొన్నారు.

మానుకోట మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు దీపావళి పండుగ సందర్భంగా సెలవులు ఇస్తున్నట్లు మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాలు వారాంతపు సెలవులు కాగా, సోమ, మంగళవారాల్లో దీపావళి పండుగ సందర్భంగా సెలవులు ప్రకటించినట్లు చెప్పారు. తిరిగి మార్కెట్ ఈ నెల 22న పునఃప్రారంభమవుతుందని, రైతులు, కార్మికులు, వ్యాపారులు గమనించాలని కోరారు.

కేసముద్రం మార్కెట్‌కు..

కేసముద్రం మార్కెట్‌కు వరుసగా ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు సెలవులు ఉన్నట్లు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రకటించారు. శని, ఆది వారాంతపు సెలవులు, 20న నరక చతుర్థశి, 21న దీపావళి పండుగ సందర్భంగా సెలవులు ఉన్నాయని, తిరిగి 22న రైతులు తమ సరుకులు మార్కెట్‌కు తీసుకురావాలని ఆయన కోరారు.

సర్కారు వైద్యంపై నమ్మకం కలిగించాలి

- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్



సమావేశంలో మాట్లాడుతున్న రవిరాథోడ్

మహబూబాబాద్ క్రైం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, సర్కారు వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి భూక్య రవిరాథోడ్ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం అన్ని పాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మండలాల వారిగా వైద్య సౌకర్యాలపై ఆయా మండలాల మెడికల్ ఆఫీసర్ల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాఖలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఫైనాన్స్ విషయాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలను అందించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముద్దదిగని మధ్యాహ్న భోజనం

● ఆందోళన చేపట్టిన విద్యార్థులు



ఆందోళన చేస్తున్న విద్యార్థులు

తొర్రూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మధ్యాహ్న భోజన పథకం అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారిపోతుంది. తొర్రూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు నాణ్యమైన భోజనం అందించాలని కోరుతూ పాఠశాల మెస్ ముందు ఆందోళనకు దిగారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం తినలేని స్థితిలో ఉందని, అన్నం ఉడకక, కూరలో నీరు, నీళ్ల చారు, గుడ్లు ప్రతిరోజు అందించాలని ఉన్నా పాఠశాల హెచ్‌ఎం విద్యార్థులకు గుడ్లు అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో సుమారు 700 మంది విద్యార్థులు ఉండగా 4 బాత్‌రూమ్‌లు మాత్రమే ఉండడంతో విద్యార్థులు గంటల పాటు క్యూలైన్‌లో వేచి ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు యూనిఫామ్ లేకుండా వచ్చిన విద్యార్థులపై పోలీసు కేసులు పెట్టిస్తానని హెచ్‌ఎం లక్ష్మీనారాయణ బెదిరిస్తున్నారని విద్యార్థులు ఆందోళన చెందుతున్నా రు. మధ్యాహ్న భోజనంపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నాణ్యమైన భోజనం అందించాలని కోరుతున్నారు.

ఆటో బోల్తా.. ఆరుగురికి గాయాలు

మరిపెడ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆటో బోల్తా పడి ఆరుగురు గాయ పడ్డ సంఘటన శుక్రవారం సాయంత్రం మండలంలోని గిరిపురంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లికి చెందిన పంథొమ్మిది మంది కూలీలు పత్తి కోయడానికి సూర్యాపేట జిల్లా మద్దిరాలకు ఆటోలో వెళ్లి, పని అనంతరం సాయంత్రం ఇంటికి తిరిగి వస్తుండగా, వేగంగా వస్తున్న ఆ ఆటో ఎదురుగా వస్తున్న మరో ఆటోను తప్పించే క్రమంలో అదుపు తప్పి బోల్తాపడింది. దీంట్లో ప్రయాణిస్తున్న గంగాదరి మంగమ్మ, అన సూర్య, సుగుణమ్మ,మల్లయ్య, పిచ్చమ్మ, మమతలు గాయపడ్డారు. మిగతా వారికి స్వల్పంగా గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స కోసం మానుకోట జిల్లా ఆస్పత్రికి బంధువులు తరలించారు.

ఆకస్మిక గుండెపోటుకు ప్రథమ చికిత్స సీపీఆరే

మరిపెడ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఆకస్మిక గుండెపోటుకు గురైనోళ్లకు సీపీఆర్ విధానమే వారికి ప్రథమ చికిత్స అని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మరిపెడ పీహెచ్‌సీలో అక్కడి వైద్య సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ ఏర్పాటు చేసి అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యవసర పరిస్థితుల్లో ఏ వ్యక్తయినా స్పృహ తప్పి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులకు గురైతే గుండె, ఊపిరితిత్తులు, మెదడుకు మధ్య రక్త ప్రసరణ లేక చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ పరిస్థితిని గుర్తించి సీఆర్‌పీ చేస్తే మెదడుకు రక్త ప్రసరణ అవుతుందన్నారు. అదే విధంగా హార్ట్‌స్ట్రోక్‌కు గురైన వారికి వెంటనే సీపీఆర్ చేస్తే వారికి అత్యవసర చికిత్స అందించినట్లవుతుందన్నారు. ఫిజికల్‌గా సీపీఆర్ ఏలా చేయాలనేది చేసి చూపించారు. కార్యక్రమంలో మరిపెడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి, డాక్టర్ స్వామి, సీహెచ్‌వో కమల, పీహెచ్‌వో మంగమ్మ, సూపర్‌వైజర్లు కృష్ణ, సుదర్శన్, లక్ష్మీకుమారి, మాధవి, పల్లె ఆస్పత్రుల సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

● దంతాలపల్లి (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శుక్రవారం డాక్టర్ కవిత ఆధ్వర్యంలో ఆరోగ్య రక్షణ అవగాహన సదస్సులో భాగంగా సీపీఆర్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు కవిత మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, గ్రామీణ ప్రాంతాలతో పాటు మండలంలోని ప్రతి పాఠశాల, మారుమూల ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల నుంచి రక్షించే చర్యలపై అవగాహన కల్పిస్తోందన్నారు. యువత పొగాకు, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సబ్‌సెంటర్ పరిధిలో వైద్య సిబ్బంది ప్రాథమిక వైద్య సేవలను సాధమైనంత వరకు అందించి పేదల ప్రాణాలను కాపాడాలన్నారు. సీజనల్ వ్యాధులపై నిత్యం ఏఎన్‌ఎంలు, ఆశలు అవగాహన కల్పిస్తే సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్సు పద్మ, సీనియర్ ఏఎన్‌ఎం సుభద్ర, ఏఎన్‌ఎం కళావతి, హెచ్‌వీలు మంగమ్మ, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



మరిపెడ పీహెచ్‌సీలో సీపీఆర్‌పై శిక్షణ ఇస్తున్న డాక్టర్ నాగేశ్వర్‌రావు

సౌర విద్యుత్‌పై సబ్సిడీలు

తొర్రూరు రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సౌరవిద్యుత్‌పై అందిస్తున్న సబ్సిడీలు వినియోగించుకోవాలని టి.జీ.రెడ్కో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని హరిపిరాలలో ప్రతి ఇంటికి సౌర విద్యుత్ వ్యవస్థను అందించడమే లక్ష్యంగా తీసుకువచ్చిన ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకంపై అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 22 గ్రామాల్లో ఈ పథకం అమలులో భాగంగా హరిపిరాలలో కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కువ సౌర విద్యుత్ ఏర్పాటును ఏ గ్రామంలో చేసుకుంటుందో ఆ గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా కోటి రూపాయలు అభివృద్ధికి ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్లాంట్ ఏర్పాటుకు బ్యాంకు రుణ సదుపాయం కూడా అందిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల వారు సబ్సిడీలు పొందడానికి https://pmsuryaghar.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి దేవయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



సౌరవిద్యుత్‌పై అవగాహన కలిపిస్తున్న గంధం రాజేందర్

న్యాయ సేవా సంస్థపై అవగాహన కలిపించాలి

దంతాలపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అంతరాతీయ పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని గున్నేపల్లిలో మండల న్యాయ సేవా సంస్థ తొర్రూరు ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి, తొర్రూరు మండల లీగల్ సర్వీసు కమిటీ చైర్మన్ తొర్రూరు దామెర ధీరజ్ మాట్లాడారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలకు ప్రతి ఏడాది ఉపాధి కల్పిం చడానికి భారత ప్రభుత్వం వివిధ పేదరిక నిర్మూలన కార్యక్రమాలు చేస్తున్నా యన్నారు. న్యాయ సేవా సంస్థలపై ప్రతి ఒక్కరికి ప్రత్యేక అవగాహన కల్పిస్తే పౌరులందరికీ న్యాయం చేకురుతుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియే షన్ వైస్ ప్రెసిడెంట్ జి.రామకృష్ణ, లీగల్ సర్వీసెస్ ప్లానర్ లాయర్ ఎం. నాగరాజు, దంతాలపల్లి మండల ఎస్సై పిల్లల రాజు తదితరులు పాల్గొన్నారు.



గున్నేపల్లిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న జడ్జి దామెర ధీరజ్‌కుమార్

గ్రానైట్ లారీ ఢీ.. 12 గొర్రెలు మృతి

తొర్రూరు రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : అతి వేగంతో వెళ్తున్న గ్రానైట్ లారీ ఢీకొని 12 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని మాటేడులో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మాటేడు గ్రామానికి చెందిన బొల్లం వీరయ్య తనకు ఉన్న గొర్రెల మందను రోజువారిగానే మేతకు తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో నెల్లికుదురు మండలం నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న గ్రానైట్ లారీ అతివేగంతో వెళ్తుండగా ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై ఢీ కొనడటంతో వీరయ్యకు చెందిన 12 గేదెలు అక్కడిక్కడే మృతి చెందాయి. దీంతో గొర్రెల కాపరికి రూ.2లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బొల్లం వీరయ్య ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ నలుమాల వెంకన్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేందర్ వెల్లడించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చిన్నగూడూరు (మరిపెడ) , అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల శుక్రవారం పరామర్శించారు. చిన్నగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు భార్య మహేశ్వరి గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ ప్రమీల బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆమె వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

తొర్రూరు రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని తొర్రూరు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈవో బుచ్చయ్య అన్నారు. మండలంలోని చెర్లపాలెం ఉన్నత పాఠశాలలో హనుమాండ్ల రాజేందర్‌రెడ్డిఝాన్సీ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు వారి ఆర్థిక సౌజన్యంతో నిర్వహిస్తున్న 69వ ఎస్‌జీఎఫ్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించడంతో ఉన్నత స్థానాల్లో రాణించడానికి దోహదపడతాయని చెప్పారు. క్రీడాస్ఫూర్తితో ఆటల ఆడి మన ప్రాంతానికి తగిన గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర, దంతాలపల్లి మండలాల ఎంఈవోలు శ్రీనివాస్, శ్రీదేవితో పాటు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సతీష్, జోనల్ సీనియర్ పీడీ ప్రవీణ్ రెడ్డి, మండల కార్యదర్శి మల్లయ్య, ట్రాస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు హనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, జిల్లా బాధ్యులు రమేశ్‌గౌడ్, ఉపాధ్యాయులు, పీడీలు, వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నేటి బంద్‌ను జయప్రదం చేయాలి

తొర్రూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ చేపట్టిన బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు అన్నారు. శుక్రవారం తొర్రూరులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నేటి బంద్‌లో ప్రజలందరు స్వచ్ఛందంగా పాల్గొనాలన్నారు. రాష్ట్రంలో ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు మోదీ వద్దకు వెళ్లే ధైర్యం లేక బీసీలను మోసం చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్ 9లో బీసీల రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. నేడు జరిగే బంద్‌కు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సహకరించాలని, బీసీ సంఘాల నాయకులతో కలుపుకుని బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు ఎం.వీరన్న, సాయిలు, లింగన్న, యాకయ్య, బిక్షపతి, ఎల్లయ్య, మహేందర్ ఉన్నారు.

● మరిపెడ రూరల్ (ఆంధ్రజ్యోతి) : లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు న్యాయపరంగా రావాల్సిన 42శాతం రిజర్వేషన్ల హక్కుల సాధనకై శనివారం జరగనున్న బీసీ బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలోని నీలికుర్తిలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షంతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి 42శాతం రిజర్వేషన్ పొందే విధంగా చేయాలన్నారు. బీసీ సంఘాల తెలంగాణ బంద్‌కు సీపీఐ సంపూర్ణమద్దతు ప్రకటించిందన్నారు. పార్టీలకు అతీతంగా బంద్‌లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

● మరిపెడ (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్లపై కొందరు కుట్రలు చేస్తున్నారని, వారి కుట్రలను అడ్డుకోవడానికి నేటి బీసీ బంద్‌లో బీసీ కులాల వారు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మరిపెడ మండల బాధ్యుడు గంధసిరి కృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ఆ సంఘం నాయకులతో కలిసి మరిపెడ బంగ్లాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో వర్తింప చేయాలని కృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు రాంపెల్లి రవి,దిగిజర్ల ముకేశ్, దుస్స నర్సయ్య, బొల్లం నర్సయ్య, మునేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దిశ నిర్దేశం ఉండాలి

దంతాలపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలలో చదివే విద్యార్థులకు దిశ నిర్దేశంపై శుక్రవారం ఇండియా లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కేరీర్ గైడెన్స్‌పై ఆ సంస్థ గైడర్ కోట కిశోర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 10వ తరగతి తరువాత విద్యార్థులు ఎంచుకునే మార్గంపై ముందస్తుగా ప్రణాళికను రూపొందించాలన్నారు. ముందు చూపుతో సరైన మార్గాన్ని ఎంచుకోకుంటే తీవ్ర ఇబ్బందులు ఉన్నాయన్నారు. నేటి సమాజంలో విద్యా రంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవతో ముందుకు వెళ్తున్నాయన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగితే లక్ష్య సాధనలో ఇబ్బందులు ఉండవన్నారు. 25ఏళ్లు ఇష్టపడి చదివితే 75ఏళ్లు హాయిగా జీవనం సాగించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పల్లా వేణుమాధవ్‌రెడ్డి, ఉపాధ్యాయులు సురేందర్ గుప్తా, నాగిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుల ముందస్తు అరెస్టు

గార్ల, అక్టోబరు 17 (ఆధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని రాజ్ భవన్ ముట్టడికి బయలు దేరిన సీపీఎం నాయకులను అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేశారు. వారిలో కందునూరి శ్రీనివాస్, అలవాల సత్యవతి, వెంకటేశ్వర్లు, ఇమ్మడి గోవిందు ఉన్నారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.

బీసీ రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

బయ్యారం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగబద్ధ బీసీ రిజర్వేషన్ల అమలుకు బీజేపీ పూర్తి మద్దతివ్వనున్నట్లు ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బయ్యారంలో శుక్రవారం పలు పార్టీలకు చెందిన 35 కుటుంబాలు బీజేపీలో చేరగా, ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు హానికరకంగామారే మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమన్నారు. బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్తున్న కాం గ్రెస్ ప్రభుత్వం అందులో ముస్లింలను చేర్చి బీసీలను మోసం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర హైకోర్టుతో పాటు అత్యున్నత న్యాయస్థానమే బీసీ రిజర్వేషన్ బిల్లును తిరస్కరించిందంటే బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత లోపబూయిష్టంగా తయారు చేశారో అర్థం చేసుకోవచ్చన్నారు. కేవలం రాజకీయ లబ్ధికోసం బీసీ రిజర్వేషన్ బిల్లును తెరపైకి తెచ్చిందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా బీజేపీ అభ్యర్థుల గెలుపు తథ్యమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన బీసీ రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్లారపు శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు, బయ్యారం మండల అధ్యక్ష, కార్యదర్శులు నాయిని శ్రీనివాస్, ఊకె రాంమూర్తి, తుమ్మల శ్రీనివాస్, నాయకులు రామక్రిష్ణ, రామారావు, ఉపేంద్ర, మంగమ్మ, విజయ, రుద్రయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, జయప్రసాద్, క్రాంతి, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.



బయ్యారంలో మాట్లాడుతున్న బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

‘నేటి బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి’

గార్ల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు కేంద్రం ఆమోదం తెలపాలని కోరుతూ శనివారం చేపట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ గార్లలో శుక్రవారం బీసీ సంఘాలు, రాజకీయ పక్షాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి పట్టణంలోని పలు కాలనీల్లో ర్యాలీ నిర్వహించి బంద్‌కు సహకరించాలని వర్తక వాణిజ్య సంస్థల ప్రతినిధులను, విద్యాసంస్థల యజమానులను కలిసి నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కందునూరి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, న్యూ డెమోక్రసీ నాయకుడు సక్రు, టీడీపీ నాయకుడు కత్తి సత్యంగౌడ్, శీలంశెట్టి రమేష్, సూత్రపు రాజు యాదవ్, రెడ్డిమల్ల ఉమేష్ పాల్గొన్నారు.

బయ్యారం : బీసీ రిజర్వేషన్ల అమలుకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మండల అఖిల పక్ష నేతలు, బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న సీపీఎం, సీపీఐ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీతో పాటు బీసీ సంఘ నేతలు బంద్‌కు మద్దతు ప్రకటించారు. సమావేశంలో రాజన్న, శ్రీనివాస్, సూర్యం, మదార్, ఉదయ్, రవి వినయ్ పాల్గొన్నారు.

కేంద్రానికి కనువిప్పు కలగాలి



కొత్తగూడలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కొత్తగూడ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ నేడు చేపట్టిన బంద్‌తో కేంద్ర ప్రభుత్వంకు కనువిప్పు కలగాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య పేర్కొన్నారు. కొత్తగూడలో శుక్రవారం వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాహుల్ గాంధీ ఆశయం అని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. రిజర్వేషన్ సాధించేందుకు అన్ని విధాలుగా పోరాడుతామని పిలుపునిచ్చారు. కొత్తగూడ, గంగారం మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ బానోత్ రూప్‌సింగ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కర్ర జనార్ధన్‌రెడ్డి, డీసీసీ సభ్యుడు వీరనేని వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి ఇర్స రాజేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, నాయకులు బోయినేనీ ప్రశాంత్‌రెడ్డి, వల్లెపు రంజీత్, నోముల ప్రశాంత్ యాదవ్, గోంది రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యం

కురవి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే పేదలకు, రైతాంగానికి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయని సీరోలు, కురవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండపల్లి కరుణాకరెడ్డి, అంబటి వీరభద్రం అన్నారు. సీరోలు మండలం తాళ్లసంకీసలో పలువురు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సహా మహిళలకు ఉచిత ప్రయాణంతో సహా అనేక పథకాలు పేదలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో నీలకంఠం ఉపేందర్, బరిగెల మహేష్, మొగిలి లింగస్వామి, ఎల్లావుల మహేష్, మొగిలి నాగార్జున్, పదిర నవీన్, సాయి, లింగుబాయి, రాజేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌నాయక్, కాలం రవీందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, ప్రతాపని బిక్షమయ్య, కామ సంజీవరావు, ప్రతాపని పుల్లయ్య, ఇనుగుర్తి ఉపేందర్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న కరుణాకర్‌రెడ్డి

మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి

రైతు సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి ఈక భిక్షం

గంగారం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది రైతు పండించిన మొక్కజొన్న పంటను ప్రభుత్వరంగ సంస్థలచే కొనుగోలు చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి ఈక బిక్షం డిమాండ్ చేశారు. శుక్రవారం గంగారంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటై ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొక్కజొన్న క్వింటాకు రూ.3వేలు, పత్తికి రూ.10వేలు గిట్టుబాటు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్సం రంగయ్య, పూనెం రవి, వీరస్వామి, బిక్షం, లక్ష్మీ నారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

‘క్రీడలపై మక్కువ పెంచుకోవాలి’

గార్ల, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు పాఠశాలస్థాయి నుంచే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని ఎస్సై రియాజ్ పాషా అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహబూబాబాద్, బయ్యారం, గార్ల మండలాల జోనల్ స్థాయి కబడ్డీ, కోకో, బాస్కెట్ బాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాపోటీల్లో గెలుపుఓటములు సహజమని, గెలుపే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మంకిడి వీరభద్రం, తహసీల్దార్ శారద, ఎంపీడీవో మంగమ్మ, మాలోత్ శివనాయక్, నాయకులు కందునూరి శ్రీనివాస్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి యాకయ్య

కొత్తగూడ, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి) : సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య డిమాండ్ చేశారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా కొత్తగూడలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు తహసీల్దారు కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజేపై దాడికి పాల్పడిన వ్యక్తి వెనుక ఉన్న శక్తులను గుర్తించి, వారిని సైతం శిక్షించాలన్నారు. సంఘటనపై సీనియర్ జడ్జీలతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ప్రేమ్‌సాగర్, వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు తాటి సుదర్శన్, నాయకులు బాల్యా శంకర్, మిడతపల్లి రవి, గూడెల్లి రవి, మహేష్, రాకేష్, ప్రశాంత్, నవీన్ పాల్గొన్నారు. 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు శనివారం చేపట్టిన బంద్‌కు ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు ఇస్తున్నట్టు యాకయ్య పేర్కొన్నారు.

ఆయిల్‌పామ్‌తో అధిక లాభాలు

జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి మరియన్న

కురవి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక దిగుబడులు పొందవచ్చునని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న అన్నారు. సీరోలు మండలం తాళ్ల సంకీస గ్రామంలోని రైతు ప్రతాపని పుల్లయ్య ఆయిల్‌పామ్ తోటలో సాగుపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి ద్వారా ఆయిల్‌పామ్ సాగు చేయాలని, మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్రభుత్వం అందించే రాయితీని పొంది ఆయిల్‌పామ్ మొక్కలు నాటాలని సూచించారు. ప్రతీ రైతు పొలంగట్లపై, పొలం చుట్టు, పెరట్లో ఆయిల్‌పామ్ పండ్ల తోటలలో, డాబాలపై కూరగాయాల సాగు చేసుకోవాలని చెప్పారు. ఈ సదస్సులో ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బి.క్రాంతికుమార్, సెరికల్చర్ అధికారి సుహాసిని, ఏఈవో రమేష్, ఆయిల్‌ఫెడ్ జిల్లా ఇన్‌చార్జి రాములు, కోరమండల్ ఇంటర్నేషనల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



200 మీటర్ల పరుగు పందెంలో పోటీ పడుతున్న అథ్లెట్లు

- రెండో రోజు పోటాపోటీగా ఈవెంట్లు
- డెకాథ్లాన్, హెప్టథ్లాన్, హార్డిల్స్, రిలే పరుగుపందాలు
- పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున వచ్చిన జనం
- కిటకిటలాడిన జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం

హోరు.. జోరు..



హార్డిల్స్‌లో పోటీ పడుతున్న మహిళా అథ్లెట్లు

ఉత్కంఠగా సాగుతున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

వరంగల్ స్పోర్ట్స్, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్) వేదికగా జరుగుతున్న 5వ జాతీయస్థాయి ఓపెన్ అండర్-23 మెన్ అండ్ ఉమెన్ అథ్లెటిక్స్ పోటీలు రెండోరోజు శుక్రవారం ఉత్కంఠగా సాగాయి. పోటీలు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో జరిగాయి. ఉదయం తొలుత 20కి.మీ. రేస్‌వాక్ జరిగింది. ఈ రేస్‌వాక్‌లో పాల్గొన్న అథ్లెట్లలో ఒకరిద్దరు అస్వస్థతకు గురయ్యారు. వారికి స్టేడియంలోని వైద్య బృందాలు వైద్యసహాయం అందించాయి. రాష్ట్ర అథ్లెటిక్స్ అసోయేషన్ అధ్యక్షుడు స్టాన్లీ జోన్స్, అథ్లెటిక్ ఇండియన్ టీం చీఫ్ కోచ్ రాధాక్రిష్ణన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి పోటీలను పర్యవేక్షించారు.

ఈవెంట్లు

శుక్రవారం ఉదయం నిర్వహించిన మెన్ అండ్ ఉమెన్, 20వేల మీటర్ల రేస్‌వాక్, 100, 110మీటర్ల హార్డిల్స్, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందెం, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, పోల్‌వాల్ట్, హైజంప్, లాంగ్‌జంప్, త్రిపుల్ జంప్, షాట్‌పుట్ క్రీడాంశాల్లో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా పోటీల్లో పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో రెండో రోజు మొత్తం 13 ఫైనల్ ఈవెంట్లు నిర్వహించగా, మరికొన్ని క్వాలీఫైయింగ్ రౌండ్లలో పోటీలు నిర్వహించారు.

రేస్‌వాక్‌లో..

శుక్రవారం ఉదయం ప్రారంభమైన 20వేల మీటర్ల రేస్‌వాక్‌లో పాల్గొనే క్రీడాకారుల కోసం ఒలింపిక్స్ నిబంధనల మేరకు పెనాల్టీ జోన్(పిట్‌లెన్)ను సింథటిక్ ట్రాక్‌పై నిర్వాహకులు ఏర్పాటు చేశారు. రేస్‌వాక్‌లో పాల్గొన్న క్రీడాకారుల్లో కొందరు తమ లెగ్ ఆఫ్ కాంటాక్ట్, బెంట్‌నీ కదలికలు సరైన పద్ధతిలో నిర్వర్తించలేకపోవడంతో వారికి రెడ్ ట్యాగ్‌తో రిఫరీ హెచ్చరికలు జారీ చేశారు. అలాగే 3సార్లు ఆ క్రీడాకారుడు కదలికలను మార్చుకోకపోతే పెనాల్టీ జోన్ వద్ద రెండు నిమిషాలపాటు పోటీల్లో పాల్గొనకుండా నిలువరించారు. రెండు నిమిషాల అనంతరం పెనాల్టీ జోన్‌ల నుంచి తిరిగి పోటీలో పాల్గొనే విధంగా అథ్లెట్‌కు రెఫరీలు అవకాశం కల్పించారు.


200 మీటర్ల పరుగులో స్వర్ణం లక్ష్యం



జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 200మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకమే సాధించడమే నా లక్ష్యం. హోరాహోరీగా జరిగిన 200మీటర్ల క్వాలిఫై రౌండ్‌లో నెగ్గాను. జేఎన్ఎస్‌లో సింథటిక్ ట్రాక్‌పై పరుగులు తీయడం ఎంతో ఆనందంగా ఉంది.

- ఇ.నితిన్ హైదరాబాద్, తెలంగాణ

తొలిసారి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నా..



జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం ఇదే తొలిసారి. 1500మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకం సాధించాను. స్వర్ణ పతకం సాధించడంతో ఎంతో ఆనందంగా ఉంది. హనుమకొండలో జేఎన్ఎస్‌లోని సింథటిక్ ట్రాక్ అథ్లెట్లకు ఎంతో అనువుగా ఉంది. తొలిసారే పాల్గొన్న జాతీయస్థాయి పోటీల్లో స్వర్ణం సాధించడంతో గర్వంగా ఉంది.

- ప్రభ్‌జ్యోత్ సింగ్, పంజాబ్

- హనుమకొండ కలెక్టరేట్



హై జంప్‌లో పోటీ పడుతున్న మహిళా అథ్లెట్లు




లాంగ్ జంప్ చేస్తున్న అథ్లెట్

జాతీయ స్థాయి అండర్- 23 అథ్లెటిక్స్ పోటీల్లో రెండో రోజు విజేతలు

- పురుషుల 20వేల మీటర్ల రేస్ వాక్ పోటీల్లో..: సచిన్ గోహ్రా ప్రథమ స్థానం (ఆర్మీ), రోషన్ కుమార్ ద్వితీయ స్థానం (ఝార్ఖండ్), హిమాన్స్‌కుమార్ తృతీయ స్థానం (ఉత్తరాఖండ్).
- మహిళా విభాగంలో: మహిమా చౌదరి ప్రథమస్థానం (రాజస్థాన్) ఆర్తి ద్వితీయస్థానం (హర్యానా), కోమల్‌పాల్ తృతీయస్థానం (మధ్యప్రదేశ్).
- 1500 పురుషుల మీటర్ల పరుగు పందెంలో..: ప్రభోద్‌సింగ్ ప్రథమస్థానం (పంజాబ్), వికాస్ ద్వితీయ (హర్యానా), ఆకాష్ బాటి తృతీయ (ఉత్తరప్రదేశ్).
- మహిళా విభాగం 100 మీటర్ల హార్డిల్స్‌లో..: ప్రంజాలి ర్యాలీపాటి ప్రథమ స్థానం (మహారాష్ట్ర), అక్షిదాస్ ద్వితీయస్థానం (తమిళనాడు), శ్రీయారాజేష్ తృతీయస్థానం (కర్ణాటక).
- పురుషుల పురుషుల పురుషుల 110 మీటర్ల హార్డిల్స్‌లో..: ఎం. క్రిషిక్ ప్రథమస్థానం (ఐటీసీఎల్), రాహిల్ షాకిర్ వీటీ ద్వితీయస్థానం(కేరళ), రతిష్ దుసిపా తృతీయ (రిలయన్స్)
- పురుషుల 400 మీటర్ల పరుగుపందెంలో..: తరణ్‌దీప్‌సింగ్ ప్రథమస్థానం (పోలీసు స్పోర్ట్స్ సెంటర్), సీటుమిశ్రా ద్వితీయ (బీహార్), అంకుల్ తృతీయ (ఎన్‌సీవోఈ త్రివేంద్రం).
- పురుషుల డిస్కస్‌త్రోలో..: ఉజ్వాల్ ప్రథమ స్థానం (జేఎస్‌డబ్ల్యూ), నాగేంద్ర అన్నప్ప ద్వితీయ (కర్ణాటక), రితిక్ తృతీయ (ఎన్‌సీవోఈ పాటియాల).
- పురుషుల షాట్‌పుట్‌లో..: అతుల్ ప్రథమస్థానం (రిలయన్స్), అనురాగ్‌సింగ్ ద్వితీయ (రైల్వేస్ స్పోర్ట్స్), నిఖిలేష్ తృతీయ (హరియాణా).
- పురుషుల డెకాథ్లాన్‌లో: కుశాల్ కుమార్ ప్రథమస్థానం (మహారాష్ట్ర), అభిజిత్ గోస్లే ద్వితీయస్థానం (ఎయిర్‌ఫోర్స్), ఎస్.హరిష్ తృతీయస్థానం (తమిళనాడు).
- మహిళల 400 మీటర్ల పరుగు పందెంలో..: ఆయూసి ప్రథమస్థానం (ఉత్తర ప్రదేశ్), ప్రియా ద్వితీయస్థానం (కర్ణాటక), సంద్రబోల్‌సబు తృతీయస్థానం (ఎన్‌సీవోఈ త్రివేంద్రం).
- పురుషుల హైజంప్‌లో.. : శివ భగవాన్ ప్రథమ స్థానంలో (హర్యాన), సుదీప్ ద్వితీయస్థానం కర్ణాటక), ఎం.డి.అలీ తృతీయస్థాయి (వెస్ట్‌బెంగాల్).
- పురుషుల లాంగ్‌జంప్‌లో..: అనురాగ్ సీవీ ప్రథమస్థానం (కేరళ), షారోన్‌దుష్ ద్వితీయస్థానం (తమిళనాడు), ఆర్యన్ చౌదరి తృతీయ స్థానం (ఉత్తరప్రదేశ్).
- మహిళల పోల్ వాల్ట్‌లో..: వి.కార్తీక ప్రథమస్థానం (తమిళనాడు), నిఖాఎల్‌దో ద్వితీయస్థానం (ఎన్‌సీవోఈ త్రివేంద్రం), విజయ్‌కుమార్ తృతీయస్థానం (తమిళనాడు).



పోల్‌వాల్ట్‌లో పోటీ పడుతున్న అథ్లెట్లు



అథ్లెట్ల స్కోర్‌ను రికార్డు చేయడానికి అమర్చిన అత్యాధునిక టీఎస్ఆర్ ఫొటో ఫినిషింగ్ కెమెరా

నేటితో ముగియనున్న అథ్లెటిక్స్ పోటీలు

హనుమకొండ, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరుగుతున్న ఐదో జాతీయ అథ్లెటిక్స్ ఓపెన్ అండర్-23 పోటీలు శనివారంతో ముగియనున్నాయి. చివరి రోజు 23 అంశాల్లో పోటీలు జరగనుండగా, 16 అంశాల్లో విజేతలెవరో వెల్లడిస్తారు. శుక్రవారం సెమీఫైనల్స్‌లో నెగ్గి ఫైనల్స్‌కు చేరుకున్న అథ్లెట్లంతా పతకాల వేట సాగించనున్నారు. ఫైనల్స్ మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభం కానున్నాయి. జావెలిన్‌త్రో (800 జీఎం), ట్రిపుల్ జంప్ (11మీటర్లు), 400 హర్డిల్స్, జావెలిన్‌త్రో (600జీఎం), త్రిపుల్ జంప్ (13మీటర్స్) 200 మీటర్లు, 800 మీటర్లు, 3000 మీటర్లలో స్త్రీ, పురుషులకు ఈ పోటీలు జరుగుతాయి. ఫైనల్స్ కావడంతో పోటీలు రసవత్తరంగా సాగనున్నాయి. శనివారం ఉదయం జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని అథ్లెట్లకు మెడల్స్‌ను ప్రదానం చేస్తారు.



పోటీల వివరాలను ఎప్పటికప్పుడు తెలియచేసేందుకు ఏర్పాటు చేసిన అనౌన్సింగ్ వ్యవస్థ

అథ్లెటిక్స్ పోటీల్లో అత్యాధునిక సాంకేతికత

- అత్యంత కచ్చితత్వంతో స్కోర్ రికార్డు
- టీఎస్ఆర్ ఫొటో ఫినిషింగ్ కెమెరాల వినియోగం
- ప్రత్యక్ష ప్రసారానికి ప్రత్యేక వ్యవస్థ
- స్కోర్ మానిటరింగ్‌కు ఎల్ఈడీ స్క్రీన్లు

హనుమకొండ, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): హనుమకొండలోని జేఎన్ఎస్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఐదో జాతీయ ఓపెన్ అండర్-23 పోటీల్లో అథ్లెట్ల స్కోర్‌ను అత్యంత కచ్చితంగా నమోదు చేయడానికి, వారి కదలికలను ఎప్పటికప్పుడు రికార్డు చేయడానికి అత్యాధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఒలింపిక్స్ తరహాలో అథ్లెటిక్స్ పాల్గొంటున్న ప్రతీ ఈవెంట్‌ను హైడెన్సీ కెమెరాలతో రికార్డు చేస్తున్నారు. రన్నింగ్, రేస్‌వాక్, హైజంప్, లాంగ్ జంప్, షాట్‌పుట్, హర్డిల్స్, పోల్‌వార్ట్‌తో సహా 21ఈవెంట్లలో పాల్గొంటున్న అథ్లెట్ల స్కోర్‌ను రికార్డు చేయడానికి టైమ్ స్కోరింగ్ రికార్డు (టీఎస్ఆర్) ఫొటో ఫినిషింగ్ కెమెరాను వినియోగిస్తున్నారు. దీనితో పాటు ఆటల పోటీలను ప్రత్యక్ష ప్రసారం చేయడానికి ట్రాక్ చుట్టూరా 12 కెమెరాలను, 2 డ్రోన్ కెమెరాలను అమర్చారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలకుగాను ఇవి అత్యంత ఖరీదైన పరికరాలు. ఇండియన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వీటిని ఉచితంగా సమకూర్చకపోవడంతో నిర్వాహకులే వీటిని రూ.8లక్షల నుంచి రూ.10లక్షలకు అద్దెకు తీసుకువచ్చామని రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి తెలిపారు. వీటితో పాటు అథ్లెట్లు తమ స్కోర్‌తోపాటు తోటి క్రీడాకారుల స్కోర్‌ను తెలుసుకునేందుకు వీలుగా స్టేడియంలో 12 ఎల్ఈడీ స్క్రీన్లను కూడా అమర్చారు. క్రీడా పోటీలను తిలకించేందుకు వచ్చిన క్రీడాభిమానులు, ప్రజలు పోటీలను వీక్షించేందుకు వీలుగా స్టేడియం ఆవరణలో అతిపెద్ద ఎల్ఈడీ స్క్రీన్‌ను కూడా ఏర్పాటు చేశారు. అథ్లెట్ల ఆట తీరును విశ్లేషించేందుకు, వారు సాధించిన స్కోర్‌ను ప్రకటించేందుకు, క్రీడా పోటీల ఫలితాలను వెంటనే ప్రకటించేందుకు ప్రత్యేకంగా మైక్ సిస్టమ్‌ను అమర్చారు. అథ్లెట్ల స్కోర్‌ను రికార్డు చేయడానికి స్టేడియం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన టెంట్‌లో ఐదుకుపైగా కంప్యూటర్లను, వీటితోపాటు క్రీడల ప్రత్యక్ష ప్రసారానికి మరో కెమెరాను, దానికి అనుసంధానంగా కంప్యూటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. పోటీల్లో స్వర్ణ, రజిత, కాంస్య పతకాలను గెలుచుకున్న అథ్లెట్లు, అలాగే కొత్త రికార్డులను నమోదు చేసిన క్రీడాకారులను విజేతలుగా ప్రకటించే ముందు వారు స్టెరాయిడ్స్ వాడింది లేనిది నిర్ధారించడానికి డోపింగ్ టెస్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రికార్డులు బ్రేక్ చేసిన అథ్లెట్ల స్కోర్‌ను ప్రకటించే ముందు, అంతకుముందు నెలకొన్న నేషనల్ రికార్డులను క్షణాల మీదే తెలుసుకునేందుకు వాటితో కొత్త రికార్డులను పోల్చుతూ విశ్లేషించేందుకు అవసరమైన డాటాను అందుబాటులో ఉంచారు. ఇందుకోసం ప్రత్యేకంగా కంప్యూటర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారు. అథ్లెటిక్స్‌ల కదలికలను ఎప్పటికప్పుడు గమనించేందుకు, పోటీలను నిరంతరం పరిశీలించేందుకు స్టేడియం చుట్టూరా సీసీ కెమెరాలను అమర్చారు.

సమాజ హిత రచయిత పేర్వారం

ఘనంగా జగన్నాథం స్మారక పురస్కారాలు ప్రదానం

హనుమకొండ కల్చరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సమాజ చైతన్యాన్ని కాంక్షించి సమాజంలో అనేక రుగ్మతలపై సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో రచనలు చేసిన గొప్ప మానవతావాది ఆచార్య పేర్వారం జగన్నాథం అని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ అన్నారు. పీఆర్ రెడ్డి భవన్‌లో పేర్వారం జగన్నాథం ఫౌండేషన్ కన్వీనర్ ఆచార్య బన్న అయిలయ్య అధ్యక్షతన జరిగిన పేర్వారం జగన్నాథం 91వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ముందుగా పేర్వారం జగన్నాథం స్మారక పురస్కారాలు అందజేశారు. 2023 సంవత్సరానికి డాక్టర్ లింగంపల్లి రామచంద్రకు, 2024కు డాక్టర్ పెద్ది వెంకటయ్యకు, 2025కు గాను పొట్లపల్లి శ్రీనివాసరావులకు శాలువా, సైటేషన్, పూలమాలతో పాటు ఒక్కొక్కరికి రూ.5వేల నగదు బహుమతి అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం అంపశయ్య నవీన్ మాట్లాడుతూ.. సంస్కారవంతమైనహృదయం నుంచే అద్భుతమైనసాహిత్యం ఉద్భవిస్తుందని అన్నారు. కవులు, రచయితలు సాహిత్య సమా వేశాలు నిర్వహించుకోవడానికి కాళోజీ కళాక్షేత్రంలో మినీ హాల్ నిర్మించి కాళోజీ ఫౌండేషన్‌కు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. గౌరవ అతిథిగా హాజరైన ఈవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నేటి అత్యాధునిక సమాజంలో విలువలతో కూడిన జీవితాన్ని మానవతాకాంక్షను ప్రతిబింబించే విధంగా సాహిత్యాన్ని సృజించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్.విద్యార్థి, పేర్వారం శంకర్‌రావు, శ్రీనాథ్, లంకా శివరామ ప్రసాద్, గట్టు రాధిక, నిధి, అన్నాల శ్రీనివాస్, డాక్టర్ ఆగపాటి రాజ్‌కుమార్, తదితర కవులు, రచయితలు పాల్గొన్నారు.



పురస్కారాలు అందుకుంటున్న ప్రముఖులు

చెత్త శుభ్రం చేస్తే ఎగ్జామ్‌లో పాస్

- కేయూ సోషియాలజీ విభాగంలో వింత ఘటన
- సెమినార్ పెట్టకుండానే మార్కులు వేసిన ప్రొఫెసర్
- విద్యా ప్రమాణాలను దిగజార్చడమే అంటున్న విద్యావేత్తలు

కేయూ క్యాంపస్ అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కాకతీయయూనివర్సిటీ క్యాంపస్‌లోని సోషియాలజీ విభాగంలో వింత ఘటన చోటుచేసుకుంది. సెమినార్‌కు బదులు డిపార్టుమెంట్‌లో చెత్త శుభ్రం చేయించి మార్కులు వేసి పాస్ చేయడం వివాదాస్పదంగా మారింది. యూనివర్సిటీ నిబంధనలు, సిలబస్‌కు విరుద్ధంగా విద్యా ప్రమాణాలను దిగజార్చేలా ఓ డిపార్టుమెంట్ హెడ్ వ్యవరించడం చర్చనీయాంశమైంది. సోషియాలజీ పీజీ కోర్సులో నాలుగు సెమిస్టర్లలో ఇంటర్నల్స్ నిర్వహించాల్సి ఉంటుంది. మూడో, నాలుగో సెమిస్టర్లలో మాత్రం ఇంటర్నల్స్‌తోపాటు సెమినార్ కూడా ప్రత్యేకంగా నిర్వహించాల్సి ఉంటుంది. సెమినార్‌లో విద్యార్థి ఏదైనా టాపిక్ ఎంచుకుని మాట్లాడాల్సి ఉంటుంది. అయితే కేయూ సోషియాలజీ విభాగంలో 2023-24 బ్యాచ్ విద్యార్థులకు మూడో సెమిస్టర్‌లో సెమినార్ నిర్వహించినప్పటికీ నాలుగో సెమిస్టర్‌లో సెమినార్ నిర్వహించకుండానే మార్కులు వేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ బ్యాచ్ విద్యార్థులకు నాలుగో సెమిస్టర్ ఎగ్జామ్ అయిపోగానే చివరి రోజు ఇంటర్నల్స్ నిర్వహించి పంపినట్లు తెలిసింది. సెమినార్ మాత్రం నిర్వహించలేదు. ఇటీవల నాలుగో సెమిస్టర్ పేపర్ వాల్యూవేషన్ అయిపోయాక ఎగ్జామ్ రిజల్ట్ ఇచ్చేందుకు వర్సిటీ ఎగ్జామ్ బ్రాంచ్ అధికారులు సిద్ధమవగా.. అప్పటికీ ఇంకా సదరు డిపార్టుమెంట్ నుంచి ఇంటర్నల్, సెమినార్ మార్కులు రాలేదని గుర్తించారు. దీంతో వెంటనే ఆ డిపార్టుమెంట్ హెడ్‌కు ఫోన్ చేసి అడగగా.. మరుసటి రోజే విద్యార్థుల ఇంటర్నల్, సెమినార్ మార్కుల జాబితాను తీసుకెళ్లి ఎగ్జామ్ బ్రాంచ్‌లో సమర్పించినట్లు తెలిసింది. దీంతో వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారులు ఆ మార్కులు కలిసి రిజల్ట్స్ ఇచ్చేశారు. అయితే ఈ రిజల్ట్స్‌పై విద్యార్థి సంఘాల నాయకులు ఆరా తీయగా.. సెమినార్ నిర్వహించకుండానే మార్కులు వేసి ఫలితాలు ఇచ్చినట్లు తెలిసింది. ఈ డిపార్టుమెంట్‌లో విద్యార్థులతో చెత్తాచెదారం శుభ్రం చేయించి 'ఇదే మీకు సెమినార్' అని సదరు హెచ్‌ఓడీ చెప్పడం గమనార్హం. ఇందుకు సంబంధించి పీజీ పూర్తి చేసినవిద్యార్థుల నుంచిరికార్డు ఆధారాలు సేకరించినసదరు నాయకులు.. ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. విద్యా ప్రమాణాలు దెబ్బతీసే ఇలాంటి అధ్యాపకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

'డీ'సీసీ..!

(5వ పేజీ తరువాయి)

36మందికి పైగా పోటీ పడ్డారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 90శాతం మంది ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో పాటు ఎన్నికల ముందే కాంగ్రెస్‌లో చేరినవారే. దీంతో వీరు పోటీకి అనర్హులు కావటం కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది.

హనుమకొండలో ఢీ అంటే ఢీ

ఉమ్మడి వరంగల్‌కు కేంద్రంగా ఉన్న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటాపోటీ నెలకొంది. డీసీసీ ప్రెసిడెంట్ పదవి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి ఇవ్వకుంటే తనకే ఇవ్వాలని అధిష్ఠానంపై కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ఒత్తిడి తెస్తున్నారని తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధిష్ఠానం ఆదేశాలను పోటీ నుంచి తప్పుకున్నానని, 15ఏళ్లకు పైగా స్థానికంగా ఉంటూ పార్టీ శ్రేణులతో కలిసిపోతున్న తనకు డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఇనుగాల తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.అలాగే దొమ్మాటి సాంబయ్య, జంగా రాఘవరెడ్డి, నమిండ్ల శ్రీనివాస్, మార్క విజయ్‌కుమార్‌తో పాటు పింగిళి వెంకటరాంనర్సింహరెడ్డి, తోట వెంకన్న, రవీందర్‌యాదవ్, బంక సరళ తదితరుల పేర్లు తెర పైకి వస్తున్నాయి. అయితే హనుమకొండ జిల్లాలో ఎమ్మెల్యేలు ఓసీ, ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఉండటంతో పాటు జడ్పీ చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వుడు అయింది. అంతేకాకుండా నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీలకు ప్రాధాన్యత దక్కలేదు. దీంతో డీసీసీ అధ్యక్ష పదవైనా బీసీలకు ఇవ్వాలని కాంగ్రెస్ నేత మార్క విజయ్‌కుమార్ అధిష్ఠానాన్ని కోరుతున్నారు. 30ఏళ్లుగా రెడ్డి సామాజికవర్గం చేతిలోనే అధ్యక్ష పదవి ఉందనే వాదనను వినిపిస్తున్నారు. దీంతో సామాజిక సమీకరణలో హనుమకొండ జిల్లా అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందో అనే చర్చ జరుగుతోంది.

నేతల నజర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో జిల్లా అధ్యక్ష పదవికి డిమాండ్ పెరిగింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో డీసీసీ అధ్యక్షులు కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. దీంతో డీసీసీ పీఠంపై పలువురు కీలక నేతలు కన్నేశారనే చర్చ జరుగుతోంది. ప్రధానంగా వరగంల్ జిల్లా అధ్యక్ష పదవి కోసం కీలక నేతలు తమ అనుచరులకు ఇప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణకు మరోసారి అవకాశం రాకుంటే ఆమె భర్త వరద రాజేశ్వర్‌రావును పోటీలో దిగుతారనే ప్రచారం ఉంది. మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తన అనుచరులకు డీసీసీ పదవి ఇప్పించుకునే ప్రయత్నంలో ఉన్నారని సమాచారం. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కార్పొరేటర్ పోశాల పద్మ, మీసాల ప్రకాష్, గోపాల నవీన్‌రాజుతో పాటు మరో నలుగురైదుగురు నేతలు బరిలో దిగుతున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి తన అనుచరులతో కూడా దరఖాస్తు చేయించారు. మొత్తంగా వరంగల్ డీసీసీ అధ్యక్ష పదవికి గట్టి పోటీ నెలకొంది.

- జనగామ జిల్లా అధ్యక్ష పదవిపై టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి నజర్ వేశారు. మొదటి నుంచి జడ్పీ చైర్మన్, లేదంటే డీసీసీ అధ్యక్ష పదవి కావాలనే ఆలోచనతో ఝాన్సీరెడ్డి ఉన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను సైతం ఝాన్సీరెడ్డి కలిసినట్లుగా ప్రచారం ఉంది. అయితే ప్రస్తుత అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి మరోసారి అవకాశం రాకుంటే కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి బరిలో నిలిచే అవకాశం ఉందనే ఊహాగానాలు వినబడుతున్నాయి. ఇప్పటికే ప్రశాంత్‌రెడ్డి డీసీసీ అధ్యక్ష పదవి కోసం ఏఐసీసీ పరిశీలకుడికి దరఖాస్తు చేసుకున్నారు. వీరిద్దరే కాకుండా మరో నలుగురైదుగురు డీసీసీ అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు చేస్తుండటంతో పాలిటిక్స్ హీటెక్కుతున్నాయి.
- ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిపై ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత అధ్యక్షుడు పైడాకుల అశోక్‌నే మరోసారి కొనసాగించాలని మంత్రి సీతక్క భావించినట్లుగా ప్రచారం జరిగింది. అయితే మూడోసారి నో చాన్స్ అనే నిబంధన తెరపైకి రావటంతో ఎవరికి డీసీసీ పదవి దక్కుతుందనే ఉత్కంఠ నెలకొంది. ఆరుగురు డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోగా, మాజీ మార్కెట్ చైర్మన్ గొల్లపల్లి రాజేందర్ పేరు తెర పైకి వస్తోంది. పార్టీలో సీనియర్ నేత కావటంతో మంత్రి గొల్లపల్లి వైపే మొగ్గు చూపిస్తోందని తెలుస్తోంది. అయితే ఏటూరునాగారం మాజీ సర్పంచ్ వెంకన్న కూడా బరిలో ఉండటంతో పాటు మల్లారెడ్డి కూడా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేయటంతో ములుగు డీసీసీ అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందనే చర్చ పార్టీలో జోరుగా జరుగుతోంది.
- భూపాలపల్లి జిల్లా అధ్యక్ష పదవికి గాజర్ల అశోక్ పేరు ప్రముఖంగా వినిపించింది. ఏఐసీసీ పరిశీలకుడికి దరఖాస్తు కూడా చేసుకున్నారు. అయితే పార్టీలో ఐదేళ్ల నిబంధన తెరపైకి రావటంతో అశోక్ ఆశలపై నీళ్లు చల్లాయనే చర్చ నెలకొంది. అశోక్‌తో పాటు అప్పం కిషన్ కూడా డీసీసీ ప్రెసిడెంట్ పదవిపై కన్నేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. భూపాలపల్లి జిల్లాఅధ్యక్ష పదవికి భారీగా దరఖాస్తులు రాగా, ఐదేళ్ల పార్టీ సభ్యత్వం నిబంధనతో 90శాతం దరఖాస్తులు కొట్టుడుపోయినట్టేననే చర్చ నెలకొంది. చల్లూరు మధుతో పాటు మరికొంతమంది సీనియర్ నేతలు డీసీసీ ప్రెసిడెంట్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.
- మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష పదవికి కూడా పోటాపోటీ నెలకొంది. అయితే ప్రస్తుత అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డికి మరోసారి అవకాశం లేకుంటే వెన్నం శ్రీకాంత్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అలాగే బీసీ నేత అంజయ్యతోపాటు పలువురు సీనియర్ నేతలు డీసీసీ అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.



–కేసముద్రం మార్కెట్‌లో విక్రయానికి తీసుకువచ్చిన మొక్కజొన్న రాశుల వద్ద పడిగాపులు పడుతున్న రైతులు

భారీగా మొక్కజొన్నల రాక

● మార్కెట్‌కు 13 వేల బస్తాల రాబడులు

● గంటన్నర ఆలస్యంగా విన్నర్‌లిస్ట్

కేసముద్రం, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం భారీగా మొక్కజొన్నల రాబడులు కొనసాగాయి. 303 మంది రైతులు 13,383 బస్తాల్లో 8029 క్వింటాళ్ల మొక్కజొన్నలు విక్రయానికి తీసుకురాగా వీటిలో 238 మంది రైతులకు చెందిన 11,016 బస్తాల్లో 6,610 క్వింటాళ్ల మొక్కజొన్నలకు వ్యాపారులు 'ఈ-బిడ్డింగ్' వేశారు. మిగిలినవి నాణ్యత లేకపోవడంతోవాటికి ఎవరూ ధర నమోదు చేయలేదు. ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈ-నామ్) విధానంలోని 'ఈ-వేలం' ద్వారా మొక్కజొన్న క్వింటాకు గరిష్ఠంగా రూ.2098, కనిష్ఠంగా రూ.1850, సగటున రూ.1959 ధరల చొప్పున వ్యాపారులు ఖరీదులు చేశారు. మొక్కజొన్న ప్రభుత్వ కనీస మద్దతు ధర క్వింటాకు రూ.2400 ఉండగా ఈ సీజన్ ఆరంభం నుంచి అంతకంటే తక్కువ ధరలతోనే కొనుగోళ్లు సాగుతున్నాయి. వరుస వర్షాలతో మొక్కజొన్న నాణ్యత తీవ్రంగా దెబ్బతినడంతోనే పైమార్కెట్‌లో ధరలు లేవని పలువురు వ్యాపారులు చెబుతున్నారు.

మొరాయించిన 'ఈ-నామ్' సర్వర్..

కేసముద్రం మార్కెట్లో ఈ-నామ్ విధానంలోని సర్వర్ మొరాయించడంతో 'ఈ-వేలం'కు ఆటకం ఏర్పడింది. 'ఈ-బిడ్డింగ్'లో ధరలు నమోదు చేస్తోంటే తరచూ 'లాగ్‌అవుట్' అవుతుండడంతో వ్యాపారులు సకాలంలో టెండరు ధరలు వేయలేకపోయారు. దీంతో అదనంగా మరో గంటన్నర సమయం ఇవ్వడంతో 12.30కు తీయాల్సిన విన్నర్‌లిస్ట్‌ను మధ్యాహ్నం 2 గంటలకు వెల్లడించారు. భారీగా సరుకులు రావడం, ఈ-వేలంలో కొంత ఆలస్యం కావడంతో రాత్రి వరకు సరుకు నింపడం, తూకాలు నిర్వహించారు. సరుకు నాణ్యతగా లేకపోవడంతో పలువురు వ్యాపారులు మొక్కజొన్న కొనుగోళ్లకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా మరికొంతమంది వ్యాపారులు బ్రాందీషాపు టెండర్లు వేయడంలో తలమునకలు కావడంతో రెండు రోజులుగా మొక్కజొన్న కొనుగోళ్లలో చురుగ్గా పాల్గొనడంలేదని సమాచారం.

నేటి బంద్‌ను జయప్రదం చేయండి

● కేంద్రంపై ఒత్తిడి పెంచి బీసీ రిజర్వేషన్లు సాధించుకుందాం

● మానుకోటలో విలేకరుల సమావేశంలో వామపక్ష నేతలు

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్‌తో శనివారం జరుపతలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శులు బి.విజయసారథి, సాదుల శ్రీనివాస్, గౌని ఐలయ్య, పాయం చిన్నచంద్రన్న పిలుపునిచ్చారు. మహబూబాబాద్ వీరభవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి బీసీ రిజర్వేషన్లను సాధించుకుందామని చెప్పారు. రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రధాని మోదీ వద్దకు వెళ్లే ధైర్యం లేక బీసీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్ పెట్టి 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బంద్‌లో బీసీలంతా పాల్గొని కేంద్రానికి తమ సత్తా చాటాలని, జిల్లాలో ప్రజలంతా స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల విషయంలో ఈ సమావేశంలో ఆయా పార్టీల నేతలు బి.అజయ్‌సారథిరెడ్డి, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, దుడ్డెల రాంమూర్తి, సూర్యం, వరిపెల్లి వెంకన్న, గుజ్జు దేవేందర్, నందగిరి వెంకటేశ్వర్లు, చైతన్య, మధు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నేతలు

మున్నూరు కాపు సంఘం మద్దతు

చట్టబద్ధత కూడిన 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్‌తో బీసీ సంఘాలు చేపడుతున్న రాష్ట్ర బంద్‌కు మున్నూరుకాపు సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నీలం శ్రీనివాస్, చందా గోపి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర బంద్‌లో బీసీలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

● తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించతలపెట్టిన బంద్‌కు తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మైన నాగయ్య తెలిపారు. మహబూబాబాద్‌లో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంద్‌లో గంగపుత్రులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశబోయిన వెంకటస్వామి, ఉపేందర్, అనిల్‌కుమార్, రాజన్న, డాక్టర్ రవి, నరేష్, సునిల్‌కుమార్, రాం మూర్తి, దశరథం, రాజేంద్ర ప్రసాద్, కనకయ్య, కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

● కేసముద్రం : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో నేడు చేపట్టిన రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మార్తినేని పాపారావు కోరారు. కేసముద్రం సీపీఎం కార్యాలయంలో శుక్రవారం సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు చొప్పరి శేఖర్, ఆవుల కట్టయ్య, శివ్వారపు శ్రీధర్, గొడిశాల వెంకన్న, చాగంటి కిషన్ పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు యాకన్న

ఇనుగుర్తి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు చెడుపాక యాకన్న ఆధ్వర్యంలో ఇనుగుర్తి తహసీల్దార్ తరంగిణికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గుజ్జునూరి బాబురావు, తమ్మడపల్లి యాదగిరి, దేవులపల్లి మధు, సలీంరామ్, జంపయ్య, జాటోత్ హరిచంద్, నరేష్, కృష్ణ పాల్గొన్నారు.

'అక్షరాలే ఆయుధాలు.. పాఠాలే ప్రాణాలు'

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : అక్షరాలే ఆయుధాలని పాఠాలే ప్రాణమని పాలమూరు యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ మందుమల రాధాకృష్ణరావు అన్నారు. మహబూబాబాద్ నలంద డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వై.కృష్ణప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన రిటైర్డ్ ప్రొఫెసర్ రాధాకృష్ణరావు మాట్లాడుతూ దేశ భవిష్యత్, సమాజ పోకడలు, భవిష్యత్ ప్రణాళికను దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు. నేటి పిల్లల ప్రవర్తన సమాజానికి తృప్తికరంగా లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ విద్యార్థుల వయసుకు మించిన ఆలోచనలతో తమ జీవితాలను తామే పాడు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ లక్ష్యాలను సాధించి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలన్నారు. ప్రతి వ్యక్తికి బద్ధకం, సోమరితనం ప్రధాన శత్రువులని వాటిని తమ దరికి చేరకుండా చూసుకుంటూ ముందుకు సాగుతూ అత్యున్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. మార్కుల కోసమే కాకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసే విధంగా విద్యాబోధన ఉండాలన్నారు.

మొక్కజొన్న క్వింటాకు రూ.3 వేలు ఇవ్వాలి

కేసముద్రం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మొక్కజొన్న క్వింటాకు రూ.3వేలు, పత్తికి రూ.10వేలు చెల్లించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు ములుకూరి జగ్గన్న, ఆవుల కట్టయ్యలు డిమాండ్ చేశారు. కేసముద్రం మార్కెట్లో శుక్రవారం వారు రైతులతో మాట్లాడారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

విద్యార్థుల లక్ష్య సాధనకు కృషి చేయాలి

● డీఈవో దక్షిణామూర్తి

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కృషి, పట్టుదలతో విద్యనభ్యసించి లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి దక్షిణామూర్తి అన్నారు. పర్వతగిరి వాస్తవ్యులు ఎర్రంరెడ్డి మహేందర్‌రెడ్డి, కంబాలపల్లి వాసి స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి ఆర్థిక సహాయంతో మహబూబాబాద్ మండలం పర్వతగిరి మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 90 మంది విద్యార్థులకు శుక్రవారం టీషర్టులు పంపిణీ చేశారు. స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, హెచ్‌ఎం మందుల శ్రీరాములు, మేకల కృష్ణయ్య, శ్రీకాంత్, ఉపాధ్యాయులు హరినాయక్, నట్టి రవి, రవికుమార్, ప్రభాకర్, కృష్ణ,రాధిక, రాజేష్ పాల్గొన్నారు.

బీసీ సంఘాల జేఏసీ చైర్మన్‌గా భిక్షపతి



భిక్షపతి చైర్మన్



విష్ణు కన్వీనర్

గూడూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : గూడూరు మండల బీసీ సంఘాల జేఏసీ చైర్మన్‌గా గూడూరు శివారు గొల్లగూడెంకు చెందిన చీర భిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కన్వీనర్‌గా వెంగంపేట గ్రామానికి చెందిన కట్ల విష్ణును ఎన్నుకున్నారు. గూడూరు మండల కేంద్రంలో ముక్తవరం సత్యనారాయణ అధ్యక్షతన బీసీ సంఘాల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు పెద్దకాసు కుమారస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా జేఏసీ నాయకులుగా పొడిశెట్టి సురేష్, నామాని సదానందం, పుట్ట ఐలయ్య, మండల కో కన్వీనర్లుగా నూకల సురేందర్, నూకల ఉపేందర్, గజ్జి లింగన్న, ఒర్రె వెంకన్న, బత్తుల లక్ష్మణ్, గుండెబోయిన మల్లేష్, నూకల అశోక్, ఎం.సత్యనారాయణ, రావుల సత్యనారాయణ, గుర్రం యాకాంబ్రం, మేరెడ్డి సురేందర్, మండల ఉపేందర్, పోతరాజు రవి, పానుగంటి వీరస్వామి, పానుగంటి శ్రీనివాస్, సంకటి ముక్తీశ్వర్, బీమగాని యాదగిరి, గోపగాని యాదగిరి, యలగం రవి, పాపని శ్రీనివాస్, దేవేంద్రాచారి, సదానందచారి, సూర గంగయ్య, వల్లెపు శ్రీనివాస్, పగిడిపాల మల్లయ్య, యలమందల సారంగం, యలమందల రవీందర్, గడ్డాల శ్రీనివాస్, పాండవుల మల్లయ్య, పెసరి నాగస్వామి, బండి శ్రీను, రాసమల్ల యాకయ్య, వెంకన్న, పోగులకొండ ఐలయ్యలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన చీర బిక్షపతి, కట్ల విష్ణులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన కుల, బీసీ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

'బంజార భవన్‌ను నిర్మించాలి'



హైదరాబాద్‌లో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, బంజార ప్రతినిధులు

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలో బంజార భవన్‌ను నిర్మించాలని బంజార ప్రతినిధులు బి.నెహ్రూరాథోడ్, కనుసోతు హట్యానాయక్, ధారవత్ స్వామి, ధారావత్ భాస్కర్, బోడ హరిలాల్ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ నేతృత్వంలో శుక్రవారం సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యధికంగా గిరిజనులున్న మానుకోట జిల్లా కేంద్రంలో వెంటనే బంజార భవన్‌ను నిర్మించాలని కోరారు. అందుకుగాను మునిసిపాలిటీ పరిధిలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి భవనం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్లు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సీఎం వేం నరేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని చెప్పారు.

సమాజంపై అవగాహన కలిగి ఉండాలి

● సీఐ జి. మహేందర్‌రెడ్డి

మహబూబాబాద్ క్రైం, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు సమాజంపై అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో సైబర్ నేరాలపై బాలికలకు గురువారం అవగాహన కల్పించారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు చెడుకు దూరంగా ఉండి మంచి మార్గంను ఏంచుకోవాలన్నారు. సైబర్ నేరగాళ్లు రోజుకోవేశాలు వేస్తున్నారని, వారి వేశాల పట్ల ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రైతునేస్తం అవార్డుకు మరియన్న ఎంపిక



మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : రైతు నేస్తం 21వ వార్షికోత్సవం సందర్భంగా ముప్పవరపు ఫౌండేషన్, రైతునేస్తం ఆధ్వర్యంలో పద్మశ్రీ ఐవి.సుబ్బారావు పేరిట రైతునేస్తం అవార్డును విస్తీర్ణ విభాగంలో జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్నను ఎంపిక చేసినట్లు పద్మశ్రీ పురస్కార గ్రహీత యడ్లపల్లి వేంకటేశ్వర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యానవన పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తూ ఆయిల్‌పామ్ తోట విస్తీర్ణంకు పాటు పడినందున ఆయన సేవలను గుర్తించి రైతునేస్తం అవార్డుకు ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ నెల 26న స్వర్ణభారతి ట్రస్టు, ముచ్చింతల్ శంషాబాద్‌లో మాజీ భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు చేతుల మీదుగా అవార్డును అందించడం జరుగుతుందని చెప్పారు.

బేతోలులో ఘనంగా ఉత్సవం

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు బేతోలులో ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉర్సు ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి సందెల్, కందిల్‌ను ఊరేగింపుగా తీసుకువెళ్లి గ్రామ శివారులో ఉన్న సుభాని దర్గావద్ద ప్రతిష్ఠించారు. గ్రామంలోని ముస్లింలు సుభాని దర్గావద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు షేక్. యూసూఫ్,మస్తాన్, మదార్, ఖాదార్‌బాబా, జావిద్, రహీం, షరీఫ్, ఇమాం, ఖాజా, పాషా, రఫీ, ఇమ్రాన్ పాల్గొన్నారు.

'ఉద్యోగావకాశాలు కల్పించాలి'

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఉద్యాన కళాశాలలోని ఖాళీగా ఉన్న పోస్టులలో ప్రభుత్వ జీవో ప్రకారం టైంస్కేల్ కార్మికుల కుటుంబసభ్యులకు అవకాశం కల్పించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లోని ఉద్యాన కళాశాల ఎదుట శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ నాయకులు, టైంస్కేల్ కార్మికులు కలిసి ముందుగా ర్యాలీ నిర్వహించిన అనంతరం కళాశాల ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి.విజయసారథిరెడ్డి మాట్లాడుతూ.. గత 30 ఏళ్లగా మల్యాల భూమిని నమ్ముకుని పనిచేస్తుంటే టైంస్కేల్ కార్మికులను వదిలి ప్రభుత్వ జీవోకు వ్యతిరేకంగా అధికారులు ఆ పోస్టులను ఇతరులతో భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. కొన్నేళ్లుగా అక్కడ పనిచేస్తున్న వారికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, కార్మికులుగా పనిచేసి మృతి చెందిన కుటుంబసభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏడీ వెంకటలక్ష్మి, ఏవో రజినీకాంత్, ఉద్యానవన అధికారి కత్తుల నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్, శ్రావణ్, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, లింగ్యానాయక్, శ్యాంప్రసాద్, షరీఫ్, ఎల్లయ్య, యాకమ్మ, కతిజ, కళమ్మ, ఐలమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.



ఉద్యాన కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు



నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు

గవాయ్‌పై జరిగిన దాడిని ఖండించాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని ప్రతీ ఒక్కరు ఖండించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నెల్లుట్ల భాస్కర్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి ప్రభాకర్ అన్నారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి వ్యతిరేకంగా మహబూబాబాద్ మోడల్ స్కూల్ ఎదుట శుక్రవారం మధ్యాహ్నభోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన ముప్పుగా పరిగణించాలన్నారు. ఇలాంటి ఘటన ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తుందన్నారు. దాడికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బయ్యారం వీరన్న, సోమ్లానాయక్, ఎం.మాధవ్, జి.ప్రకాశం, ఎం.రాజ్‌కుమార్, బ్రహ్మనందరెడ్డి, శరత్‌బాబు, పర్వతాలు, లచ్చిరాం, బి.రమేష్, ఉప్పలయ్య, కవిత, వెంకటయ్య, మధు, శ్రీవాణి పాల్గొన్నారు.

రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి

గూడూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : బీసీ రిజర్వేషన్‌ల సాధన కోసం శనివారం జరిగే రాష్ట్రబంద్‌ను జయప్రదం చేయాలని గూడూరు మండల బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ చీర భిక్షపతి, కన్వీనర్ కట్ల విష్ణు పిలుపునిచ్చారు. గూడూరు మండల కేంద్రంలో శుక్రవారం బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఇచ్చిన రాష్ట్ర బంద్‌లో యువకులు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, కుల సంఘాల నాయకులు పాల్గొనాలన్నారు. బీసీలు ఐక్యంగా ఉద్యమిస్తేనే హక్కులు, న్యాయబద్ధమైన డిమాండ్లను సాధించుకోవచ్చన్నారు. నేడు జరిగే బంద్‌కు వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలు సహకరించాలన్నారు.



మాట్లాడుతున్న మండల బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ చీర భిక్షపతి

గాయపడిన మహిళ మృతి

నర్సింహులపేట (మహబూబాబాద్ క్రైం) అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ మహిళ మహబూబాబాద్ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్సై ఎం.సురేష్ శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం. నర్సింహులపేట మండలంలోని కొమ్ములవంచలో ఈనెల 16న ఆటో, ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో నలుగురు గాయపడి చికిత్స పొందుతుండగా, వారిలో ఒకరు మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : కంబాలపల్లి గ్రామానికి చెందిన జానాల రాంరెడ్డి అదృశ్యమైనట్లు రూరల్ ఎస్సై దీపికారెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. కంబాలపల్లిల వాసి రాంరెడ్డి ఈ నెల 5న వ్యవసాయ కూలీ పనులకు వెళ్తానని చెప్పి ఇంటి నుంచి బయలు దేరి తిరిగి రాలేదు. వారి కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆయన ఆచూకి లభ్యం కాలేదు. శుక్రవారం రాంరెడ్డి తల్లి భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

బావిలో పడి రైతు మృతి

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరతండాలో బావిలో పడి అంగోతు ఇస్రా (54) మృతి చెందాడు. రూరల్ ఎస్సై దీపికారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. తండాకు చెందిన రైతు ఇస్రా ఏడాది నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మతిస్థిమితం కోల్పోయి ఈనెల 15న రాత్రి 10 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లి పోయాడు. గత రెండు రోజులుగా అతని కోసం గాలిస్తుండగా శుక్రవారం గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో ఇస్రా శవమై కన్పించాడు. వెంటనే పోలీసుల సమాచారం అందించగా పోస్టు మార్టం నిమిత్తం ఆయన మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య గంగి, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి పెద్ద కుమారుడు సూక్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపతున్నట్లు దీపికారెడ్డి తెలిపారు.

51 జీవోను రద్దు చేయాలి

● జీపీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ నేత వెంకటయ్య

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మల్టీ పర్పస్ వర్కర్ విధానంతో రాష్ట్రంలో 200 మంది కార్మికులు చనిపోయారని, కార్మికుల మెడపై ఉరితాడులా ఉన్న జీవో నెంబరు 51ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ అనుబంధ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో శుక్రవారం జీపీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులు ప్రతి నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా తదితర అనేక పనులు చేయడం జరుగుతుందని చెప్పారు. వారికి ప్రతీ నెల వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన మల్టీ పర్పస్ వర్కర్ విధానంతో రాష్ట్రంలో 200 మంది గ్రామపంచాయతీ కార్మికులు చనిపోయారని, ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడంతో వారి కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 51ను రద్దు చేయాలని, రెండవ పీఆర్సీ పరిధిలోకి పంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని కోరారు. ఈ నెల 24, 25 తేదీల్లో గార్ల మండల కేంద్రంలో జరిగే సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.



నూతన జిల్లా కమిటీ బాధ్యులతో వెంకటయ్య

సంఘం జిల్లా కమిటీ ఎన్నిక..

మహబూబాబాద్‌లో మహాసభ అనంతరం 35 మందితో సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎమ్డీ. మొయినుద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎల్లయ్య, లతీఫ్, దాసు, యాదగిరి, కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా బండ్ల అప్పిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా లచ్చయ్య, యాకయ్య, అశోక్, ఉపేంద్రాచారి, కోశాధికారిగా ధర్మారపు సుధాకర్ ఎన్నికయ్యారు. ఈ మహాసభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, కుమ్మరికుంట్ల నాగన్న, దస్తగిరి, ఆదిశేషులు, వెంకటయ్య, బాబు, సురేష్, రమేష్, ప్రసాద్, విజయ, అనిత, ఉమ పాల్గొన్నారు.